క్లుప్తంగా

సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీని కలిసిన ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్: పుట్టపర్తిలోని సత్య సాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రత్నాకర్‌కు ఇందిర శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ట్రస్టు ద్వారా ఎన్నో గొప్ప సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి రావాలని, ఘన్‌పూర్‌లో ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేయాలని ఆమె కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారని, తప్పనిసరిగా ఘన్‌పూర్ నియోజకవర్గానికి వచ్చి సేవా కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని నమిలిగొండకు చెందిన కుందూరు శ్రీనివాస్‌రెడ్డిని నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో శ్రీనివాస్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, రెడ్ల న్యాయమైన హక్కులు, డిమాండ్ల సాధనకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చాడ వెంకట్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాజనర్సింహకు సత్కారం



చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త పెండ్యాల శరత్ బాబు గురువారం హైదరాబాదులోని గాంధీభవన్‌లో రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మాజీ ఉప ముఖ్య మంత్రి సిలారపు దామోదర రాజనర్సింహ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులుగా నియమితులైన సందర్భంగా విద్యావేత్తగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు.

ఆర్థికసాయం



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన పోకల శ్రీశైలం(87) బుధవారం అనారోగ్యంతో మృతిచెందగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి బాధిత కుటుంబానికి గురువారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యుడు ఉమ్మగోని రమారాజు, పాలకుర్తి నాగరాజు పాల్గొన్నారు.

పెద్దాపురం మృతి తీరనిలోటు

దేవరుప్పుల: మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ పులిగిళ్ల పెద్దాపురం మృతి బీఆర్‌ఎస్ పార్టీకి తీరనిలోటని మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కొత్తవాడలో పెద్దాపురం సంతాపసభ నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల తాజా, మాజీ అధ్యక్షుడు తీగల దయాకర్, బస్వ మల్లేషం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, పొట్టిగుట్ట తండా సర్పంచ్ మూఢ శంకర్ నాయక్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ శీల తిరుమలేష్, లొడంగి వెంకటేశ్వర్లు, జంగు రాజు, కొమురయ్య, స్థానిక నాయకులు పులిగిళ్ల వెంకన్న, సారయ్య, రాసాల మల్లయ్య పాల్గొన్నారు.

నివాళి



దేవరుప్పుల: మండలంలోని కడవెండికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు వెన్నమనేని యాదగిరిరావు గురువార అకాల మృతి చెందడంతో పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, తాటిపల్లి మహేష్, మాజీ సర్పంచ్ సుడిగెల హనుమంతు, వార్డు సభ్యులు చెన్నూరి రాంబాబు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాశ బోయిన మల్లేష్, చెన్నూరి నర్సింగరావు, దరగాని రాములు, మహేందర్‌జీ పాల్గొన్నారు.

ఘనంగా రక్షాబంధన్



మంత్రికి రాఖీ కడుతున్న సర్పంచ్



రఘునాథపల్లి: అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు



జనగామ రూరల్: తండ్రి శ్రీనివాస్‌రెడ్డికి రాఖీ కడుతున్న కూతురు శ్రీషితారెడ్డి



జనగామ రూరల్: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి రాఖీ కడుతున్న కీర్తన

అక్కా తమ్ముళ్ల అనురాగానికి, అన్నా చెల్లెల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. పుట్టింటికి వచ్చిన మహిళలతో ఇళ్లు కళకళ లాడాయి. తమ సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. రాఖీ పండుగ సందర్భంగా గ్రామాల్లో సందడి నెలకొంది. చిన్నా పెద్ద తేడాలేకుండా అందరూ తమ సోదరులకు, ప్రముఖులకు రాఖీ కట్టి సంతోషం పంచుకున్నారు. రాఖీ పండుగతో గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో, బస్టాండ్‌లు ప్రయాణికులతో కిటకిటలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ రూరల్: ఏడుగురు సోదరులకు రాఖీ కడుతున్న సోదరి



దేవరుప్పుల: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి రాఖీ కడుతున్న రుూన్సీరెడ్డి



పాలకుర్తి: బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నవీన్‌కు రాఖీ కడుతున్న సోదరీమణులు



నర్మెట: ఎంపీపీ గోవర్ధన్‌కు రాఖీ కడుతున్న రుూన్సీరాణి



బచ్చన్నపేట: ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రాఖీ కడుతున్న మాజీ జెడ్పీటీసీ స్వప్న



జనగామ రూరల్: రాఖీ కడుతున్న చెల్లెలు



కొడకండ్ల: యజ్ఞోపధారణ చేస్తున్న పద్మశాలీలు



బచ్చన్నపేటలో..

కన్యకాపరమేశ్వరి ఆలయంలో హోమం



దేవతలకు కల్యాణం నిర్వహిస్తున్న ట్రస్ట్ చైర్మన్ దంపతులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయ 13వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయ ట్రస్ట్ చైర్మన్ లగిశెట్టి భిక్షపతి–రాజమణి దంపతుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో హోమాలు నిర్వహించారు. ఆలయ అర్చకుల మంత్రోచ్చారణాలతో ఉదయం గణపతి పూజలు, కన్యకాపరమేశ్వరి మాత, శ్రీఅభయాంజనేయస్వామి, నవగ్రహాలకు అభిషేక మహోత్సవం నిర్వహించారు. శివ పార్వతులు, శ్రీ పద్మావతి వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామిలకు నూతన వస్త్రాలు అలంకరించి కల్యాణోత్సవం నిర్వహించారు. శ్రీరామదాసు భజన మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఏం సిద్దేశ్వర్ పర్యవేక్షణలో గబ్బెట, ఖిలాషాపూర్, కన్నాయిపల్లి , మీదికొండ భజన బృందాలు అత్యంత భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు.

గొర్రెల పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలి

జఫర్‌గఢ్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని గొల్ల కురుమలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు కోరారు. మండలంలోని తమ్మడపల్లి(జి), సూరారం, షాపల్లికి మంజూరైన 21 యూనిట్ల గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని రాజు తమ్మడపల్లి (జి)లో గురువారం ప్రారంభించి మాట్లాడారు. మండల పశువైద్యాధికారి మౌనిక, సిబ్బంది నరేష్, రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ గద్ద కొంరయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.



గొర్రెలను పంపిణీ చేస్తున్న రాజు

ఉద్యోగ విరమణ తప్పదు



డ్రైవర్‌ను సన్మానిస్తున్న వరంగల్ డీఎం ధర్మసింగ్

చిల్పూరు: ఉద్యోగ విరమణ తప్పదని వరంగల్ ఆర్టీసీ డీయం ధర్మసింగ్ అన్నారు. మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బొల్లెపల్లి వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సమావేశంను హనుమకొండ డిపోలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 35 ఏళ్ల పాటు ఆర్టీసీ డ్రైవర్‌గా పలువురి మన్ననలు పొందాడని ఉద్యోగ విరమణ పొందినా సీనియర్‌గా తోటి డ్రైవర్లకు సూచనలు, సలహాలు అందివ్వాలని కోరారు. అనంతరం వెంకటేశ్వర్లు–యాదలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. సీఐ నజియా సుల్తానా, సూరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎఫ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కడియం శ్రీహరిని కలిసిన సర్పంచ్‌లు

జఫర్‌గఢ్/చిల్పూరు: ఇటీవల బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని ప్రకటించడంపై జఫర్‌గఢ్, చిల్పూరు మండలాలకు చెందిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు హనుమకొండలోని నివాసంలో శ్రీహరిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.



శ్రీహరికి అభినందనలు తెలుపుతున్న సర్పంచ్‌లు

4న సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్సవాలు

తొర్రూరు రూరల్ : ఈనెల 4న మండలంలోని వల్మిడి గ్రామంలో పున:ప్రతిష్ఠించిన శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తామని సర్పంచ్‌లు శీలం లింగన్నగౌడ్, హపావత్ సురేష్, విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని వెంకటాపురం, అమర్‌సింగ్ తండా, దుబ్బతండాలకు గురువారం చేరుకున్న ప్రచార రథానికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు లింగన్న, సురేష్, విజయ్‌కుమార్ మాట్లాడారు. ఆలయాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఉత్సవాల్లో పాల్గొంటారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు అంకూస్, సీసీ రేణుక, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గణపతి దీక్షల స్వీకరణ



కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో పలువురు భక్తులు గణపతి దీక్షలను గురువారం స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపకుడు, భద్రకాళి దేవస్థాన ఆస్థాన పండితుడు ఐనవోలు అనంత మల్లయ్యశర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దీక్షా నియమాలను ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు శర్మ వివరించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రవి, పీఆర్వో మణిదీప్, సుధీర్ పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో మద్విఖనస జయంతి

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మద్విఖనస జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్విఖనస సేవా సమితి ఆధ్వర్యంలో విఖనస మహర్షి ప్రతిమకు పంచామృతాభిషేకం, విశేష అర్చనలు, పూజలు జరిగాయి. ఈ సందర్భంగా సేవా సమితి కోశాధికారి డాక్టర్ అజిత్‌కుమార్ మాట్లాడుతూ అత్యంత ప్రాచీన చరిత్ర గల వైఖానస ఆగమ శాస్త్రాల అనుగుణంగానే ప్రపంచవ్యాప్తంగా అధ్యాత్మిక ఆరాధన కేంద్రాలు వెలిసినట్లు వివరించారు. కార్యక్రమలో అర్చకులు వేదాంతం పార్థసారథి, సంపత్, స్థానికులు రాంబాబు, చక్రవర్తి, మురళి పాల్గొన్నారు.

కొలంబో ఆశయ సాధనకు పాటుపడాలి



ఫాదర్ కొలంబో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కమిటీ బాధ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఫాదర్ కొలంబో ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్ అన్నారు. డివిజన్‌కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఫాదర్ కొలంబో విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో కొలంబో 14వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలంబో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిరుపేదలకు ఫాదర్ కొలంబో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సింగపురం ఎల్లేష్, సింగపురం రవి, తాటికొండ వినయ్, సున్నం యాదగిరి, జీడి ప్రసాద్, చింత అంజి, గాదె రాజు, అశోక్, రవీందర్, యాదయ్య, విజయ్, గద్దల యాదగిరి, రవి, ఫాతికుమార్, యేసురత్నం, ఏలియా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వేతనాల పెంపుతో వీఓఏల హర్షం



దేవరుప్పుల: సింగరాజుపల్లిలో..

కొడకండ్ల/దేవరుప్పుల: ప్రభుత్వం మహిళా సంఘ సహాయకుల వేతనాల పెంపు, జీఓ జారీ చేయడంపై వీఓఏలు హర్షం వెలిబుచ్చారు. ఈ మేరకు గురువారం కొడకండ్ల, దేవరుప్పులలో సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ యాకయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల: క్షీరాభిషేకం చేస్తున్న వీఓఏలు

మండప నిర్మాణానికి విరాళం

తరిగొప్పుల: మండలంలోని అంకుషాపూర్ శివారు బంజరుపల్లి గ్రామంలో గణేశ్ మండప నిర్మాణానికి గ్రామానికి చెందిన స్వర్గీయ బైకని కొమురమ్మ యాదవ్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు బైకని బాలరాజు యాదవ్ రూ.25వేల విరాళాన్ని గురువారం కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా రూ.2.5 లక్షలతో గణేశ్ మండప నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజ్, మాజీ సర్పంచ్ ముక్కెర ఐలయ్య, పోతరబోయిన వెంకటయ్య, ముక్కెర రాములు, బైకని లచ్చయ్య, చందర్‌రావు, శ్రీను, అశోక్, తిరుపతి, సతీష్, పెద్దబోయిన రాజు, నాగరాజు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న బాలరాజు

ఆలయాల్లో పౌర్ణమి వేడుకలు

పాలకుర్తి: రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో పద్మశాలీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జంధ్యాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచగుళ్ల ఆలయంలో పద్మశాలీలు నూలు పౌర్ణమిని జరుపుకున్నారు. ఆలయంలో శ్రీభక్త మార్కండేయ స్వామి వారికి అర్చకులు పూజలు నిర్వహించారు. తెలంగాణ పద్మశాలీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడారపు సుధాకర్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, ఉప్పలయ్య, కాటబత్తిని వెంకన్న పాల్గొన్నారు.



వేడుకలో పాల్గొన్న పద్మశాలీలు

21వ శతాబ్దంలో జీవ నైపుణ్యాలే కీలకం

రామన్నపేట: 21వ శతాబ్దంలో జీవ నైపుణ్యాలే కీలకమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నవ నిర్మాణ్ కోచ్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ అన్నారు. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో యూ ఆర్ టాపర్స్ శిక్షణ కార్యక్రమంలో గురువారం పాల్గొని విద్యార్థులకు జీవ నైపుణ్యం అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు డొమైన్ విజ్ఞానంతో పాటు సాఫ్ట్ స్కిల్స్‌పై ప్రాధాన్యం పెంచుకోవాలని సూచించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థుల్లో మార్పులు రావాలన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని అంతర్జాలంలో కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో గడపాలన్నారు. సమాజమే అనేక నైపుణ్యాలు నేర్పుతుందని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు బానిస కావొద్దని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్, వాసవి క్లబ్ వరంగల్ అధ్యక్షుడు గుంటూరు వెంకటనారాయణ, వెనిశెట్టి ఉమామహేశ్వర్, గన్ను సంపత్‌కుమార్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

సాయిబాబా ఆలయంలో సామూహిక గాయత్రీ ధారణ

వరంగల్: పవిత్ర శ్రావణమాసంలోని జంధ్యాల పౌర్ణమిని పురస్కరించుకొని అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్ జంక్షన్‌లోని సాయిబాబా ఆలయంలో సామూహిక గాయత్రీ ధారణను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి పద్మశాలీలు ప్రత్యేక పూజలు నిర్వహించి గాయత్రీ ధారణ ధరించారు. ఎల్‌బీనగర్‌లోని పద్మశాలీ పరపతి సహాయ సహకార సంఘంలో సామూహిక గ్రాయత్రీ పూజ నిర్వహించి నూతన జంధ్యాధారణ చేశారు. కార్యక్రమంలో నాయకులు వద్నాల నరేందర్, గోరంటల రాజు, శామంతుల శ్రీనివాస్, సూర్యనారాయణ, ఝలుగం శ్రీనివాస్, బేతి అశోక్, సుధాకర్, నాగరాజు, ఎల్లయ్య, సారంగపాణి, రవి, రవీందర్, అవినాశ్, క్రాంతి, చిప్ప వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రభుత్వ చీఫ్‌విప్‌ను కలిసిన ఎన్‌ఆర్‌ఐ

కాశిబుగ్గ: హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను వరంగల్ లేబర్‌కాలనీకి చెందిన సౌదీ ఎన్‌ఆర్‌ఐ మహమ్మద్ ఇర్ఫాన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్‌కు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, బిల్డర్ ఫారుఖ్ ఉన్నారు.



రోడ్డుపై పారుతున్న మురుగునీరు

● ఇబ్బంది పడుతున్న వార్డు ప్రజలు

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టలోని రెండో వార్డులోని పల్లగుట్ట–కృష్ణాజీగూడెం రోడ్డుపై మురుగు నీరు పారుతుండడంతో ప్రయాణికులతో పాటు, వార్డు ప్రజలు మురుగు వాసనకు తోడు దోమలతో ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో డ్రెయినేజీలు నిర్మించినా ఊరి చివర కాల్వ నిర్మాణం చేపట్టక పోవడంతో గ్రామంలోని ఇళ్లలోని నీరు రోడ్డుపై పారుతోంది. దీంతో దుర్గంధం, దోమలతో ఉండలేక పోతున్నామని జీపీలో తెలిపినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. చాలా మందికి జ్వరాలు వచ్చాయని అధికారులు, సర్పంచ్ స్పందించి డ్రెయినేజీ నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



డ్రెయినేజీ లేక జనావాసాల మధ్య నిలిచిన చెత్త



పల్లగుట్టలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జనగామ :
9951602871
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కె. మల్లేష్ (S.R) : 9849921793 (పాలకుర్తి)
యం.డి. ఖలీల్ (S.R) : 8179719313 (జనగామ)
జి. రవియాదవ్ (A.C.O) : 9032782191